# మనం కరీంనగర్

జగిత్యాల-రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-మంచిర్యాల-కొమురంభీమ్

ఆదివారం | 24 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9




● వ్యాపారస్తులకు కొమ్ము కాస్తూ..

అన్నదాతల పట్ల నిర్లక్ష్యం

● చిమ్మ చీకట్లో విక్రయించలేక..

దళారుల బారిన పడుతోన్న రైతులు

● కరీంనగర్ వీక్లీ మార్కెట్ రైతు బజార్‌లో

రైతన్నల యాతనలు



# రైతుల బతుకుల్లో చీకట్లు నింపుతోన్న 'కరీంనగర్ రైతు బజార్'

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): అన్నదాతల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని పాలకులు చేస్తోన్న ప్రకటనలు అక్కడి వరకే పరిమితమవుతున్నాయి. పండించిన పంటలను రైతులే నేరుగా తీసుకుని వచ్చి విక్రయించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన రైతు బజార్లు ఆ దిశగా ప్రయోజనాన్ని చేకూర్చడం లేదు. మార్కెట్ కమిటీ సిబ్బంది ఓ వైపు, దళారులు మరోవైపు, వ్యాపారస్తులు ఇంకోవైపు చేరి రైతన్నలను నిలువునా దగా చేస్తున్నారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన వసతులను కూడా వారు పొందకుండా చేస్తూ, దిక్కులేని పరిస్థితుల్లో దళారుల బారిన పడేలా చేస్తున్నారు కొందరు ప్రబుద్ధులు.. ఈ తతంగమంతా సాక్షాత్ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వీక్లీ మార్కెట్ రైతు బజారులో నిత్యకృత్యంగా మారుతోంది. కరీంనగర్ వీక్లీ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన రైతు బజార్‌లో దళారులు, వ్యాపారస్తుల రాజ్యమే కొనసాగుతోంది. తాము పండించిన కూరగాయలను ఇక్కడకు విక్రయించేందుకు తీసుకువస్తోన్న రైతన్నలు నిలువునా దగా పడుతున్నారు. సంబంధిత కింది

మిగతా 2లో..

## టీఎస్పీఎస్సీ పేపర్లు అమ్ముకున్న గజదొంగ సీఎం కేసీఆర్

టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యులను తక్షణమే భర్తరఫ్ చేయాలి

గ్రూప్-1ప్రిలిమ్స్ రద్దు టీఎస్పీఎస్సీ, ప్రభుత్వ నిర్వాక్యానికి నిదర్శనం

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

5లో





## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందెలా కృషి చేయాలి

2లో

చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రతిరోజూ విద్యార్థులను యాక్టివిటీస్ చేయించి ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

## రైతుల బతుకుల్లో చీకట్లు నింపుతోన్న

# 'కరీంనగర్ రైతు బజార్'



మొదటి పేజీ తరువాయి..

స్థాయి సిబ్బంది, దళారులు, వ్యాపారస్తులు కలిసి రైతన్నల చుట్టూ అసౌకర్యాల ఉచ్చును బిగిస్తున్నారు. విక్రయాలు జరిపేందుకు యత్నించే రైతులకు కనీస వసతులు లేకుండా చేస్తూ తప్పనిసరి పరిస్థితుల్లో దళారుల బారిన పడే పరిస్థితులు కల్పిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా ప్రజలకు విక్రయించేందుకు ఇక్కడకు వస్తుంటారు. రాత్రి వేళల్లో ఇక్కడకు పంటలను తీసుకువచ్చే రైతన్నలు, తెల్లవారేవరకు విక్రయాలు సాగిస్తుంటారు. శుభకార్యాలు జరిగే సమయాల్లో రాత్రి నుంచి తెల్లవారే జాము వరకు విక్రయాలు సాగిస్తుంటారు. ఈ వీక్లీ మార్కెట్ లోపల రైతు బజార్ నిర్వహిస్తుండగా, బయట హోల్ సేల్ కూరగాయల వ్యాపారాలు సాగుతుంటాయి. అయితే ఈ వ్యాపారస్తులు, సంబంధిత మార్కెట్ సిబ్బంది మధ్య ఏం అవగాహన కుదిరిందో గానీ..? రైతులు కూరగాయలు విక్రయించే రైతు బజార్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. దీంతో చిమ్మచీకట్లోనే అన్నదాతలు విక్రయాలు సాగించే దుస్థితి దాపురించింది. అదే విధంగా ఇదే ప్రాంతంలో రైతుల నుంచి కూరగాయలు కొనుగోలు చేసి మారు వ్యాపారం నిర్వహించే వారు కూడా ఇక్కడే విక్రయాలు సాగిస్తుంటారు. అయితే వీరితో పాటు హోల్ సేల్ వ్యాపారాలు నిర్వహించే స్థలాల్లో విద్యుత్ దీపాలు మాత్రం దేదీప్యమానంగా వెలుగొందుతుంటాయి. ఈ పరిస్థితిపై అనేక సార్లు రైతులు సంబంధిత సిబ్బంది, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకపోగా, ఫిర్యాదు చేసిన రైతన్నలకు మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు వాపోతున్నారు. సంబంధిత సిబ్బంది వ్యవహరిస్తోన్న తీరుతో చీకట్లో విక్రయాలు జరపలేక, తెల్లవారిన తర్వాత అమ్ముకునే పరిస్థితులు లేక, తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు తెచ్చిన కూరగాయలను చచ్చీ చెడి దళారులకు, మారు వ్యాపారస్తులకు తక్కువ ధరతో విక్రయించాల్సిన దుస్థితి దాపురించింది. రైతు బజార్లో చోటుచేసుకుంటున్న పరిస్థితుల కారణంగా తాము తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంటోందని అనేక మంది రైతులు వాపోతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటల ను సిబ్బంది, వ్యాపారస్తుల నిర్వాకం వల్ల తక్కువ ధరలకే విక్రయించి నష్టపోవాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ రైతు బజార్‌పై దృష్టి సారించి, తమ సమస్యలను పరిష్కరించి పంటలను



నేరుగా ప్రజలకు విక్రయించేలా చర్యలు చేపట్టాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### అధికారులు పట్టించుకోరా..?

### కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు



వీక్లీ మార్కెట్‌లోని రైతు బజార్‌లో రైతుల పట్ల వివక్ష కొనసాగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు..? రైతులకు ప్రయోజనం కలిగించేందుకు ఏర్పాటు చేసిన రైతు బజార్లలో ఇలాంటి దుస్థితి దాపురిస్తుంటే సంబంధిత అధికారులు చర్యలెందుకు చేపట్టడంలేదు. ఇది సరైంది కాదు. ఆరుగాలం కష్టించి పండించిన కూరగాయలను విక్రయించేందుకు వస్తున్న రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సిన అవసరముంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్లు తెరిచి రైతులకు ఉపయోగ పడే రీతిలో రైతు బజార్ ముందుకుసాగేలా చర్యలు చేపట్టాలి.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందెలా కృషి చేయాలి



పెద్దపల్లి, సెప్టెంబర్ 23(మనం ప్రతినిధి): పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందెలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం మండలంలోని అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విద్యార్థుల జీవిత ఆశయ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన లక్ష్మసాధన కోసం నిర్విరామంగా కృషి చేయాలని, ప్రభుత్వం తరుపున అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పాఠ్యాంశాలలోని వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ పలు ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానం చెప్పడంతో జిల్లా కలెక్టర్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వినూత్న రీతిలో విద్యా బోధన చేస్తూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగే దిశగా కృషి చేయాలన్నారు. ప్రతిరోజు కొంత సమయం విద్యార్థులకు కేటాయించి వారిచే వివిధ రకాల వినోద కార్యక్రమాలు నిర్వహించాలని, అందులో పాల్గొన్న విద్యార్థులకు తప్పనిసరిగా ప్రతిరోజు అభినందించాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రులు సైతం పిల్లలపై శ్రద్ధ వహించాలని, ఇంటి దగ్గర తప్పనిసరిగా కొంత సమయం చదువుకునేలా జాగ్రత్త పడాలని, ఇంటిలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, పాఠశాలలోని టీచర్‌లతో స్టాఫ్ రూంలో సమావేశమై పాఠశాలలో అందిస్తున్న విద్యా ప్రమాణాలు, చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెరుగైన విద్యాప్రమాణాలు అందించేందుకు తీసుకుంటున్న తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. ఈసమావేశంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, టీచర్లు, సంబంధిత అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్, కొప్పుల చిత్రపటాలకు పాలాభిషేకం



వెల్గటూర్, సెప్టెంబర్ 23 మనం న్యూస్): ఎండపల్లి మండలం రాజారాంపల్లి కూడలి రహదారి అభివృద్ధి కోసం 2 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడాన్ని హర్షిస్తూ శనివారం సిఎం కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేండ్ల కృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగ రమేష్ ల అధ్వర్యంలో పిఎస్అర్ కూడలి వద్ద క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే రాయపట్నం ,రాజారాంపల్లి, ధర్మారంలో రహదారులు కూడలిల అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు మంజూరు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంగ రాములు,మెరుగు జానీ, నేరెళ్ళ మల్లేష్,దేవి కృష్ణ, రాజా రాం పటేల్,ఏలేటి అనిల్ రెడ్డి,యాదగిరి, గజ్జి తిరుపతి, సురేందర్, మంతెన సురేష్, లింగయ్య పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘంలో వైద్య శిబిరం



భీంగల్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): భీంగల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం శానిటేషన్ వర్కర్లు, మహిళా గ్రూప్ సభ్యులకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్,. కమిషనర్ జి. రాజేందర్., ఐదవ వార్డు కౌన్సిలర్ బోదిరె నర్సయ్య. ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ సతీష్ గౌడ్. మల్లెల ప్రసాద్ ,ఏ డి ఎంసీ అధికారి నందన్ రెడ్డి (మెప్మా )ఏఎన్ఎం సాయమ్మ, ఆశ వర్కర్ లు స్వప్న ,లహరి, వసంత, మెప్మా ఆర్పీలు జలజ, వాసంతి లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బా పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం

చిగురుమామిడి, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో శనివారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బడి బాగుపడాలన్న, బడిలో విద్యార్థులు బాగుపడాలన్నా ప్రభుత్వంతో పాటు అటువైపు ఉపాధ్యాయులకు, ఇటు వైపు తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉంటుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తే ఆ బడి పది కాలాల పాటు దివ్యతేజంగా వెలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల వైద్యాధికారి ధర్మా నాయక్, హఫ్సాన, పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమాజంలో మీడియా పాత్ర మరువలేనిది

## జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్

లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): సమాజంలో మీడియా పాత్ర మరువలేనిదని జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్ అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ భవన్ ఆవరణలో అంగన్వాడీ, మెప్మా, జర్నలిస్ట్ లకు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విలేకరుల వృత్తి చాలా విలువైందని, సమాజంలో దానికంటూ ఒక ప్రత్యేక గౌరవం ఉందన్నారు. ప్రపంచంలో ఏ మూలకు ఏమి జరిగిన మీడియా ద్వారానే పౌరులకు తెలుస్తుందని వివరించారు. రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్ కు ప్రత్యేకత ఉందని అవగాహన కల్పించారు. స్వాతంత్ర్యం రాకముందు మీడియాపై బ్రిటిష్ ఆంక్షలు ఉండేవని, తర్వాత ఎంతో మంది త్యాగాల ఫలితంగానే మీడియాకు స్వేచ్ఛ లభించిందని వివరించారు. జర్నలిస్ట్ లు బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ఫోక్సో చట్టం, గృహహింస చట్టం, వినియోగదారుల చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్ మాట్లాడుతూ విలేకరు వృత్తి అనేది కత్తి మీద సాములాంటిదన్నారు. మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్ మాట్లాడుతూ మీడియా నేటి సమాజంలో అత్యంత శక్తివంతమైందని, దాని పరిమితులు గుర్తించి జర్నలిస్ట్ లు నడుచుకోవాలని సూచించారు. పరిశీలించి, తగిన జాగ్రత్తలు పాటించి, విలువలతో కూడిన న్యూస్ ఉండాలన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ మాట్లాడుతూ సమాజం కోసం విలేకరులు కేవలం అతి తక్కువ గౌరవ వేతనంపై పని



చేస్తారని, విలేకరుల సేవలు గుర్తించాలని, న్యాయ విజ్ఞాన సదస్సులో పలు చట్టాలపై అవగాహన కల్పించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీపి పద్మ, సీనియర్ న్యాయవాదులు కోమిరెడ్డి సత్తన్న, సురేందర్, ఐసిడిఎస్ సిడిపిఓ రేష్మ, మెప్మా అధికారి శంకర్, సత్యం,గణేష్, మల్లిఖార్జున్, అంగన్వాడి టీచర్స్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్, గౌరవ అధ్యక్షులు ప్రసన్న కుమార్, ప్రధాన సలహాదారులు చీకటి తిరుపతి, ఉపాధ్యక్షులు తిరుమలేష్, సౌడం రాజు, నోవా, భాను, ప్రచార కార్యదర్శి ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం హోమం

## రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని,నవంబర్ 23 (మనం న్యూస్): నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవనం కొనసాగించాలని జయ దుర్గాదేవి ఆలయంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హోమం నిర్వహించారు. తెలిపారు. శనివారం గోదావరిఖని జవహర్ నగర్ స్టేడియం వద్ద గల జయ దుర్గాదేవి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే చందర్ హోమం చేశారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ మెజార్టీతో గెలవాలని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో పాలన సాగించాలని ఎమ్మెల్యే అమ్మ వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కొడుకు,కోడలు మణిదీప్, స్నేహిత దంపతులు తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బొమ్మకల్ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్



కొత్తపల్లి, సెప్టెంబర్ 23 (మనం న్యూస్)ః బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం తీరుతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసిన కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కలిసిన ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు రేవంత్‌రెడ్డి కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## గొల్లపల్లిలో గడప గడపకు కాంగ్రెస్



తిమ్మాపూర్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కార్యదర్శి మామిడి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు కవ్వంపల్లి- గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా గ్రామంలో పాదయాత్ర నిర్వహిస్తూ పార్టీ గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు ఎస్.ఎల్ గౌడ్, ఎంపీటీసీ సభ్యులు బండారు రమేష్, గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పింగిలి కృష్ణ రెడ్డి, మండల కార్యదర్శి జాంగా రామకృష్ణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు కర్ర మణికంఠ, గ్రామ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు వేల్పుల మధు, నాయకులు కొమ్మెరా సుధాకర్ రెడ్డి, మల్లెతుల తిరుపతి, వెన్నం సుధాకర్ రెడ్డి, కొమ్మెరా శ్రీనివాస్ రెడ్డి, గడ్డం మహేందర్, దులం శంకర్, దేవా రాజు, సాయిల్ల రజినీకాంత్, కాల్వ రాజు, కాల్వ సందీప్, సాయిల్ల రాకేష్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 20.5 కిలోల గంజాయి దగ్ధం చేసిన పోలీసులు

కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 23 (మనం న్యూస్)ః కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని పోలీసులు దగ్ధం చేశారు. శనివారం జిల్లా మాదకపదార్థాల నియంత్రణ కమిటి సభ్యులు, అడిషనల్ డిసిపి సి.రాజు, ఎసిపి సి.ప్రతాప్, ఇతర అధికారుల సమక్షంలో ఎన్డీపిఎస్ నిబంధనల ప్రకారం కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లోని నిర్దేశిత డ్రగ్ డిస్పోజ్ ప్రదేశంలో 20కిలోల 500గ్రాముల గంజాయిని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ త్రీటౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ సురేష్, సంబంధిత పోలీస్ స్టేషన్లకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఇల్లందకుంట మనం న్యూస్: మండలంలోని బూజునూరు గ్రామానికి చెందిన కటంగూరి కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందగా శనివారం ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా రూ. 5000లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ ఎగ్గటి జగన్, బూరుగుల ఐలయ్య, దివాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, భాస్కర్, రవీందర్‌రెడ్డి ,సరోజన పాల్గొన్నారు.

## టిడిపి మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో

# గురుద్వారలో ప్రత్యేక ప్రార్థనలు



కరీంనగర్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్)ః తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా జైలు నుండి తక్షణమే విడుదల కావాలని కోరుతూ ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. బసాలాత్ ఖాన్, ఉపాధ్యక్షులు సర్దార్ జోగేంద్ర సింగ్‌ల ఆధ్వర్యంలో సిక్కువాడిలోని గురుద్వారలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ నియోజక వర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ గంగాధర కనకయ్య ముదిరాజ్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాణపు ఆగయ్య, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దామెరసత్యం, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం, ప్రధాన కార్యదర్శి తీ గుట్ల రమేష్, అధికార ప్రతినిధి దాసరి రామకృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ బసాలత్ ఖాన్, వాణిజ సెల్ అధ్యక్షులు ఎలిమిళ్ళ కిషన్, పట్టణ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి హయగ్రీవా చారి, పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు సర్దార్ జోగేందర్ సింగ్, ఎస్ కే అహ్మద్, మేకల రాజమల్లు, అనవేని రజిత, సురేందర్ కౌర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట కోర్టు కానిస్టేబుల్‌కు ప్రశంసా పత్రం




ఇల్లంతకుంట, సెప్టెంబర్ 23 (మనం న్యూస్)ః ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తోన్న కోర్టు కానిస్టేబుల్ చందు నాయక్‌కు పోలీసు శాఖ ప్రశంసా పత్రం అందించింది. మండలంలోని ఎక్కువ కక్షి దారులను కోర్టులో హాజరు పరచడంతో పాటు, ఇటీవల జరిగిన లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేసిన చందు నాయక్‌కు ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్సై డి.సుధాకర్ చందునాయక్‌ను అభినందించారు.

# వినాయక మండపాలను సందర్శించిన మేయర్ సునీల్ రావు



కరీంనగర్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్)ః వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను మేయర్ యాదగిరి సునీల్ రావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా 53వ డివిజన్ పరిధిలోని ఫండస్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని దర్శించుకుని స్కూల్ చైర్మన్ తో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం కాశ్మీర్ గడ్డ హనుమాన్ దేవాలయములో ప్రతిష్ఠించిన వినాయక మండపాన్ని సందర్శించి స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి చంద్రమౌళి తో కలిసి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. 33వ డివిజన్ పెద్దమ్మ టెంపుల్ దేవాలయం సమీపంలో పెద్దమ్మ యూత్ క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుని, భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం అయ్యప్ప దేవాలయంలో సమీపంలో ఆదర్శయూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక పండపాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి... భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను నగర ప్రజలు సంతోషాల మధ్య జరుపుకోవాలన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు ప్రకటించారు. గణేష్ నిమజ్జనాలకు నగరపాలక సంస్థ ద్వారా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రేన్ సౌకర్యం, మంచి నీటి సౌకర్యం, జిల్లా యంత్రాంగంతో ప్రత్యేక గజ ఈతగాల్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలీస్ శాఖ వారి సహకారం తో కట్టుదిట్టమైన భద్రత మధ్య నిమజ్జనానికి వినాయకులను తరలిస్తామన్నారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పలు వినాయక మండపాల నిర్వాహకులు, యూత్ క్లబ్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన నాగుర్ల



ఇల్లందకుంట మనం న్యూస్: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఇంగ్లే మోతయ్య, ఇంగ్లే ఉప్పలక్క అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని శనివారం రాష్ట్ర రైతు ఋణ విమోచన కమిటీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆరెసం క్షేమసంఘం నాయకులు జండా రాజేష్, ఇంగ్లే రామారావు, అదర్ సండే నాగేశ్వర్ రావు, ఇంగ్లే ప్రభాకర్‌రావు, ఇరువాల శ్రీనివాస్‌రావు, హిమ్మత్‌నగర్ నాయకులు బాపురావు, రాజేశ్వర్‌రావు, రాజీరు,సంపత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటపై అవగాహన సదస్సు



ఇల్లందకుంట మనంన్యూస్: మండలంలోని కనగర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామంలోని రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్ ఆయిల్ ఫామ్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మట్ట రజిత వాసుదేవరెడ్డి హాజరయ్యారు. వ్యవసాయ విస్తరణ అధికారి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడం వల్ల అనేక లాభాలు కలవని అలాగే రైతులకు అనేక రాయితీలు లభిస్తున్నాయని తెలిపారు. పంట మధ్యలో నాలుగు సంవత్సరాలు అంతర్గత పంటలు పండించుకోవచ్చని ఇది లాభదాయకంగా ఉంటుందని, కావలసిన రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని లేదా నేరుగా వచ్చి నన్ను సంప్రదించినగాని కావలసిన సమాచారం ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామసంచాయతీ కార్యదర్శి కిషన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రీన్ వుడ్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని...

## విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 23 (మనం న్యూస్)ః సిబిఎస్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న గ్రీన్ వుడ్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం గ్రీన్ వుడ్ పాఠశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలకు జిల్లా విద్యాశాఖ అధికారులు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం ఆడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో సిబిఎస్ఇ సిలబస్ పేరిట విద్యార్థులను అడ్మిషన్లు చేయించుకొని వారి తల్లిదండ్రుల వద్ద నుండి కోట్ల రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేసుకుని స్టేట్ సిలబస్ చెబుతున్నారన్నారు. నాన్ లోకల్ ఫ్యాకల్టీ ఉంటుందని నమ్మ బలికి తీరా చూస్తే లోకల్ మినిమం క్వాలిఫైడ్ ఉపాధ్యాయులను నియమించుకున్నారని దీనితో పెద్ద మొత్తంలో మోసపోయామని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.



## గణనాథునికి కరెన్సీతో అలంకరణ

సుల్తానాబాద్,సెప్టెంబర్ 23 మనం న్యూస్ ః గణేష్ నవరాత్రుల ఉత్సవంలో భాగంగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్‌లో శుక్రవారం రాత్రి 9,99,999 కరెన్సీ నోట్లతో గణనాథుని అలంకరణ చేశారు. ఈ కరెన్సీ అలంకరణతో గణనాథుడు భక్తులకు ఎంతగానో ఆకట్టుకున్నారు. 100,50,20 నోట్లతో ఈ అలంకరణ జరిగింది. ఆర్యవైశ్యులతో పాటు ఇతర కాలనీలవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి గణనాథుని దర్శించుకున్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో పేరెంట్స్ ఓరియంటేషన్

పెద్దపల్లి, సెప్టెంబర్ 23(మనం ప్రతినిధి): పెద్దపల్లి పట్టణంలోని శనివారం గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో పేరెంట్స్‌కి ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రులకు ఓరియంటేషన్ స్థానిక సిరి పంక్షన్ హాల్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ప్రముఖ జెసిఐ ట్రైనర్‌లు ప్రవీణ్ కుమార్,బి.శంతన్ కుమార్, జవహర్‌బాబులు హాజరై తల్లిదండ్రులు పిల్లలతో ఎలా ప్రవర్తించాలి, వారిని ప్రయోజకులుగా ఎలా తీర్చిదిద్దడానికి తీసుకోవాల్సిన మెళకువలను వివరించారు. పిల్లలు చదువులో వెనుకబడడానికి, వారి ప్రవర్తన మారడానికి కారణాలు చెప్తూ, వారిని ఏవిధంగా సరియైన దారిలోకి తీసుకుని రావాలని అనే అంశాలు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లలను టీవి, మొబైల్ వాడకం నుండి దూరం చేసేలా వారికి ఎలాంటి పనులు కల్పించాలి, వారి దృష్టిని ఎలా మర్చాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు.

నేటి సమాజంలో పిల్లలు,తల్లిదండ్రుల మధ్య
పరస్పర సంబంధాలు కలిగిఉండాలి
గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్



ఈసందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు, తల్లిదండ్రుల మధ్య ఉండాల్సిన పరస్పర సంబంధాలు కలిగి ఉండాలని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. పిల్లల పట్ల పెద్దలు ప్రవర్తించే విధానాల గురించి అందరికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈపేరెంట్స్ ఒరియంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసి తమకు పిల్లల పట్ల ఉండాల్సిన బాధ్యతలు, పిల్లల విపరీత ప్రవర్తన కి గల కారణాలు తెలియజేశారు. తమకు అవగాహన కల్పించిన గాయత్రి విద్యాసంస్థల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, పిఇటి నవీన్,స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలను అరికట్టేందుకే పోలీస్ కళాబృందంతో ప్రచారం

## మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన సదస్సులు

## మంథని సిఐ గడిగోప్పులు సతీష్

ముత్తారం,సెప్టెంబర్ 23 మనం న్యూస్ : సైబర్ నేరాలను అరికట్టేందుకు మహిళలపై అత్యాచారాలు జరగకుండా వారికి భద్రత కల్పించేందుకు తీసుకోవాలసిన చర్యలపై రామగుండం సిపి రేమా రాజేశ్వరి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందాలచే గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టినట్లు మంథని సిఐ గడిగోప్పుల సతీష్ తెలిపారు. శుక్రవారం రాత్రి ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ వద్ద పోలీస్ కళాబృందం వారు నిర్వహించిన సదస్సులో సీఐ గడి కొప్పుల సతీష్ ముత్తారం ఎస్సై మధుసూధన్‌రావు తో పాల్గొని మాట్లాడుతూ సీ టీం లపై పాటల రూపంలో అవగాహణ కల్పించారు. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అఘైత్యా లు, మూడనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలను ఉత్తేజపరిచే విధంగా కళాబృందం వారు పాటలతో ఆకర్షించుకున్నారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా ఫోను చేసి ఓటిపి నంబర్లు కానీ ఏ సమాచారం అడిగిన చెప్పవద్దని చెప్పినట్లయితే మన అకౌంట్‌లో ఉన్న డబ్బులు ఖాళీ అవుతాయని తెలిపారు. కొత్త వ్యక్తులు ఫోను చేసినట్లయితే పోలీస్‌శాఖ కు సమాచారం అందించినట్లయితే వెంటనే అ



నంబర్‌ను ట్రేస్ చేసి వారిని కనుక్కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పోలీస్ కళాబృందం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముత్తారం ఎస్సై మధుసూధన్‌రావు,హెడ కానిస్టేబుల్ రవీందర్,కానిస్టేబుల్ అశోక్ తదీతరులు పాల్గొన్నారు.

## సుద్దాలలో అన్నదానం కార్యక్రమం



సుల్తానాబాద్,సెప్టెంబర్ 24 మనం న్యూస్ : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కాసర్ల అనంతరెడ్డి,ఉపసర్పంచ్ ఎనగంటి రాజు,కో ఆప్షన్ సభ్యులు పోగుల విజయ్‌కుమార్,శ్రీనివాస్,సదయ్య, రాంచందర్, అజయ్,రాజు ,అనిల్, నరేష్, అభినయ్‌లతో పలువురు పాల్గొన్నారు.

## సెంటినరీకాలనీలోని స్థానిక జూన్-1 లో ఘనంగా అన్నదాన కార్యక్రమం



రామగిరి,సెప్టెంబర్ 23 మనం న్యూస్ : రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని స్థానిక రాణి రుద్రమదేవి స్టేడియం పక్కన గల జోన్-1 శ్రీ సిద్ధి వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్ట శైలజ మరియు రత్నపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైదం బండలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అమరేందర్



ముత్తారం,సెప్టెంబర్ 23 మనం న్యూస్ : మండలంలోని మైదంబండ గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అమరేందర్‌రావు గ్రామపంచాయతీ సర్పంచ్ ఏర్రం శారధ సదానందం సూచన మేరకు సీజనల్ వ్యాధులు ప్రబులుతున్న దృశ్య శనివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి,దీనిలో భాగంగా ఓపి 102 మందికి పరీక్షలు నిర్వహిచంగా వారిలో కొందరికి జలుబు,దగ్గు ఉండగా కొంత మందికి జ్వరాలు ఉన్నవారికి బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేసి టీ హబ్ పెద్దపల్లి పంపుతూ మందులు పంపిణీ చేయడం జరిగినది. బ్లడ్ శాంపిల్స్ రిపోట్ వచ్చిన తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రమ్మని తెలిపారు. అందరూ తమ తమ ఇళ్లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అని దోమల బారినుండి కాపాడు కొనడానికి దోమ తెరలు వాడాలని,నీటిని ఎక్కువ రోజులు నిల్వ చేయకుడదని ఇంటి ఆవరణలో చెత్త,నీరు,నిల్లలు లేకుండా చూసుకోవాలని,ఆరోగ్య విద్యబోధన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి దీప్తి,హెఈవో నర్సింహారెడ్డి,పిహెచ్‌ఎన్ లలిత,లాబ్ టెక్నీషియన్ అనిల్,సూపర్‌వైజర్ పశుల శ్రీనివాస్,ఎఎన్‌ఎం శోభారాణి, పుష్పాలత,ఆశాలు రాజేశ్వరి,రజిత,శేశి,కల్పన పాల్గొన్నారు.

## రంగమ్మ పల్లెలో ఘనంగా మహా అన్నదానం



జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): జమ్మికుంట మండల పరిధి లోని రంగమ్మ పల్లిలోని వినాయక మండపం వద్ద శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని కోరే రాజు కుమార్, కోరే రమేష్, నిర్వహణ కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు మాట్లాడుతూ ఆది దేవుని వద్ద మహా అన్నదానాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ చైర్మన్ నరిగే రాజేందర్,కోశాధికారి గొరిగే కుమారస్వామి, కమిటీ సభ్యులు నిమ్మల శంకర్, గోపు రాజయ్య, నీల మహేందర్, గోవింద సతీష్, ముదిగిరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఏవైఎస్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా మధు




వెల్గటూర్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం ధర్మపురి నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి గా పాత గూడూరు గ్రామానికి చెందిన బోయిని మధు ను నియమిస్తూ అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గజ్జెల కాంతం నియామక ఉత్తర్వులను శనివారం అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సంబంధించి సహకరించిన జాతీయ అధ్యక్షుడు సంఘ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంబేడ్కర్ ఆశయాలే స్ఫూర్తిగా యువత ను చైతన్య వంతం చేస్తానని, యువత రాజకీయంగా,ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పేట బాస్కర్ జిల్లా అధ్యక్షుడు కొంగర పవన్,వర్కింగ్ ప్రెసిడెంట్ చేవుల మద్ది వినోద్,నియోజక వర్గ అద్యక్షుడు దూడ భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మంతెన లక్ష్మన్, ప్రజా సంఘాల జెఎసి జిల్లా అధ్యక్షుడు మల్లా రెడ్డి , సీనియర్ నాయకులు చొప్పదండి లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన ఫోటో గ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక చూయూత



సుల్తానాబాద్,సెప్టెంబర్ 23 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పులి రాజు అకాలం మరణం చెందిగా వారి కూతుర్లు పులి జాహ్నవి,పులి భార్గవి లకు తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మరియు పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్‌లు సహకారంతో సుల్తానాబాద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇద్దరికీ కలిపి 10,000 రూపాయల చెక్కును శనివారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లను ఆదుకోవడం కొరకు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ మరియు పెద్దపల్లి జిల్లా అసోసియేషన్‌లు నిరంతరం కృషి చేస్తున్నాయని అన్నారు. జాహ్నవి,భార్గవిలకు ప్రతి సంవత్సరం ఫోటో గ్రఫీ దినోత్సవం రోజున 10,000 రూపాయలను తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ద్వారా అందిస్తామని అన్నారు. మండలంలోని ప్రతి ఫోటో గ్రాఫర్ కుటుంబ భరోసా పథకంలో చేరాలని అన్నారు. ఈ సందర్భంగా తమ పిల్లల చదువులకు ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర,పెద్దపల్లి జిల్లా,సుల్తానాబాద్ మండల అసోసియేషన్ లకు పులి రాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండలం ఫోటో విడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లరాజు,జిల్లా గౌరవ సలహాదారులు కుర్మ రమేష్‌బాబు,గంధం రాజేశం,మండల కోశాధికారి రాపోలు తిరుపతి,జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ఏదుల్ల సంపత్,వియాపురం చింటు,శ్రీమంతుల శిశ,తదితరులు పాల్గొన్నారు.

## కింగ్ కోటి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



కొత్తపల్లి ,సెప్టెంబర్ 23 ( మనం న్యూస్)ః వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భగా స్థానిక ఏడవ వార్డులోని కింగ్ కోటి యూత్ క్లబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ అనుమాండ్ల చంద్రమౌళి, నాయకులు కారం రవిప్రసాద్, బూసా రామకృష్ణ గౌడ్, చిట్యాకరి, శ్రీనివాస్, గడ్డం, శ్రీనివాస్, బుస విజయ్, బన్నీ గౌడ్ , శ్రవణ్, అరుణ్, అఖిలేష్, బబ్బి, మనీష్, హరి, సూరి, శివ,సాయిరాం,కిరణ్, గిరి, దీపక్, వెంకట్, బన్నీ, కింగ్ కోటి యూత్ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# మన ఓటే మన భవితకు బాట

## ఓటు ప్రాముఖ్యతపై జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహణ

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లి,సెప్టెంబర్ 23(మనం ప్రతినిధి): మనం ఎన్నికలలో ఓటు మన భవితకు బాట వేస్తుందని, 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఓటు ప్రాముఖ్యతపై నిర్వహించిన వివిధ పోటీల ముగింపు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ పాల్గొన్నారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే విధంగా స్వీప్ ఆక్టివిటీస్‌లో భాగంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం అనే అంశంపై పాటలు రాయడం, స్కిట్, పద్యాలు రాయడం వంటి పోటీలను జిల్లా స్థాయిలో నిర్వహించారు. మండల స్థాయిలో పాఠశాలలు, కళాశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో కలెక్టరేట్ పోటీలు నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమానం అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.10వేల



నగదు, రెండవ స్థానంలో నలిచిన వారికి రూ.8వేలు, మూడవ స్థానంలో నిలిచిన వారికి రూ.5వేలు నగదు బహుమానం అందజేశారు. విద్యార్థులకు నగదుతో పాటు సర్టిఫికెట్లను అందజేసినట్లు అదనపు కలెక్టర్ అరుణశ్రీ తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు హాజరవుతారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్, సెక్టోరల్ అధికారి ఐ.విజయ్‌కుమార్, పెద్దపల్లి మండల విద్యాశాఖ అధికారి టి.సురేంద్రకుమార్,కమాన్‌పూర్ మండల విద్యాధికారి సంపత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో తప్పొప్పుల బాధ్యత బిఎల్ ఓలదే

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గోపి

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): ఓటర్ జాబితాలో తప్పొప్పులను సవరించే బాధ్యత స్థానిక బిఎల్ ఓలదేనని కలెక్టర్ బి గోపి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో



శనివారం బిఎల్ ఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారం6లు నూతన ఓటర్లు 18,19 ఏండ్లు దాటిన వారు ఎంత మంది నమోదు అయ్యారు. అలాగే మరణించిన వారి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా అని చేర్పులు మార్పులు ఏమున్నా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్ లిస్ట్ లో తప్పొప్పులు ఏమీ జరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక బిఎల్ వివోలదేన న్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజనీ, గిర్దావర్లు తిరుపతి, సంతోష్ కుమార్, ఏ ఎస్ ఓ హేమ, కార్యాలయ సిబ్బంది రాజేందర్, రాజు, రమేష్, కాజిమ్,స్వామి, నవీన్ మండల బి ఎల్ ఓ లు మున్సిపల్ ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## 27న వినాయక నిమజ్జనోత్సవం నిర్వహించాలి

### విశ్వహిందూ పరిషత్

కరీంనగర్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా నిర్వహించనున్న నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు సూచించారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు ఇనుగంటి మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో శనివారం హిందూ ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ టి. ఈశ్వర్‌ను నియమించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితులు నమిలకొండ రమణాచార్యులు, నగర పురోహితులు మంగళంపల్లి శ్రీనివాస్ శర్మ, విభాగ్ ప్రముఖ ఊట్కూరి రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి ఆదిమూల విద్యాసాగర్‌లు పాల్గొని వినాయక నిమజ్జనోత్సవం గురించి చర్చించారు. ప్రభుత్వ అధికారులు కూడా 27న నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నారని, వారికి కూడా నివేదిక పంపామని తెలిపారు. వినాయకుని నిమజ్జనోత్సవాన్ని అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రభుత్వ అధికారులు అందరూ సహకరించి విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు, సభ్యులు కోరారు.

## నిర్దేశిత సమయంలో టీఎస్ఐపాస్ అనుమతులు జారీ చేయాలి

### అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్

పెద్దపల్లి, సెప్టెంబర్ 23(మనం ప్రతినిధి): జిల్లాలో త్వరగా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టీఎస్ఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో జారీ చేయాల



ని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టీ.ఎస్.ఐ.పాస్,టి-ప్రైడ్‌పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టీఎస్ఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సకాలంలో జారీ చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 22ప్రతిపాదనలలో 18ప్రతిపాదనలకు వివిధశాఖల వారు జారీ చేసిన అనుమతులను అదనపు కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న 4ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి వెంటనే అనుమతులు జారీ చేయాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టీ-ప్రైడ్ పథకం కింద నూతనంగా ఏర్పాటు చేసిన 5మంది ఎస్సీ, ఎస్టీ సేవారంగ యూనిట్లకు 16.68 లక్షల పెట్టుబడి సబ్సిడీని అదనపు కలెక్టర్ మంజూరు చేశారు. ఈసమావేశంలో జీ.ఎం పరిశ్రమలశాఖ మధుసూదనాచారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మధుసూధన శర్మ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, విద్యుత్‌శాఖ డీఈ రవి, ఇతర శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి



బాలకిషన్ విద్యార్థులకు సూచించారు. శనివారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి 7వ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ..సీఎం కేసిఆర్ బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించాలనే ఉద్దేశ్యంతో గురుకులాలను నెలకొల్పారని, దీనికి గాను పాఠశాలల్లో చదివేందుకు సీట్ల కోసం విద్యార్థులు పోటీ పడుతున్నారని, గురుకులాల్లో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతున్నారని అన్నారు. గత సమైక్యాంధ్రలో ఆడ బిడ్డల దుఃఖాలు చూసామని, కానీ నేడు తెలంగాణలో ఆడపిల్ల అంటే అదృష్టలక్ష్మి పుట్టిందనేలా చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందని కొనియాడారు. తెలంగాణలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ వచ్చిందని, మీరు అనుకుంటే డాక్టర్లు కావచ్చును, విదేశాల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, ఎక్కడ చదివినా ఫలితాలు మన దేశానికి అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీపీ కేతిరెడ్డి వనిత- దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎల్. వీరారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ విమలతో పాటు స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన సమయంలో డీజేలు నిషేధం

శంకరపట్నం, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): గణేష్ నిమజ్జనం సమయంలో డిజె సౌండ్ బాక్స్ లను ఉపయోగించడం నిషేధమని కేశవపట్నం ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ డిజె బాక్స్‌లను మండపాల వద్ద, నిమజ్జనం సమయంలో ఉపయోగించవద్దని మండలంలోని గణేష్ మండప నిర్వాహకులను ఆదేశించారు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణపతి ఉత్సవాలను శాంతియుతంగా నిబంధనలకు లోబడి ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎవ్వరైనా అత్యవసరం అయితే కేశవపట్నం పోలీస్ లను సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర రెడ్డి, పోలీస్ సిబ్బంది, గణేష్ భక్తులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాలను మరోమారు రోడ్డుకీడ్చిన ప్రభుత్వం

## ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటి మెంబర్ అజయ్

పెద్దపల్లి, సెప్టెంబర్ 23(మనం ప్రతినిధి): దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేపర్ లీకులతో, పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వం నిర్లక్ష్య పూరిత వైఖరి అని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ మెంబర్ అజయ్ ఆరోపించారు. ఈసందర్భంగా అజయ్ మాట్లాడుతూ గతంలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మరియు ఇతర ప్రశ్నపత్రాలను అమ్ముకోవడానికి ప్రయత్నించి లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున పడేసిన రాష్ట్ర ప్రభుత్వంపైన చేసిన అనే ఉద్యమాల కారణంగా పరీక్షలను రద్దుచేసి నిర్వహించిన రీ ఎగ్జాంలో కూడా సరైన చర్యలు పాటించకుండా ఇష్టానుసారంగా గ్రూప్-1ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించి రెండోసారి కూడా పరీక్ష రద్దుకి కారణమైందని మండిపడ్డారు. రెండోసారి నిర్వహించిన గ్రూప్-1ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ వివరాలు, హాల్ టికెట్ నెంబర్ లేకుండా ఓంబుషీట్ ఇచ్చి అసైంటిఫిక్‌గా పరీక్ష నిర్వహించడం కారణంగా పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రెండోసారి గ్రూప్-1పరీక్ష రద్దు చేయడం జరిగిందన్నారు. ఈప్రభుత్వానికి ఉద్యోగాలు భర్తీ చేయాలనే ఉద్దేశ్యం లేదని ఎలక్షన్లు దగ్గరకొస్తున్నాయనే కారణంలో ఓటు బ్యాంకు కోసం ఆడప, దడప నోటిఫికేషన్ ఇస్తూ పేపర్ లీకేజీలతో కుట్రపూరితంగా నిరుద్యోగుల జీవితాలను రోడ్డు కీడ్చాడని మండిపడ్డారు. దీనిలో భాగంగా పేపర్లు అమ్ముకోవడానికి ప్రయత్నించడం, ప్రశ్న పత్రాల్లో తప్పులు దొర్లే విధంగా వ్యవహరించడం ఏదో రకంగా కోర్టు ద్వారా పరీక్షను రద్దు చేయించి ఉద్యోగాల భర్తీని ఆపడం కోసం చేస్తున్న కుట్ర మరోసారి తేటతెల్లమైందని ఆరోపించారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లుతూ ఈరాష్ట్ర ప్రభుత్వం అనైతికంగా నిరుద్యోగుల పట్ల శాపంగా మారిందని ఎద్దేవాచేశారు. ఏబీవీపీ టీఎస్పీఎస్సీ పేపర్ లీకే జీకి కారణమైన నిర్లక్ష్య ప్రభుత్వంపై అనేక ఉద్యమాలు చేసి టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయాలని, పేపర్ లీకేజీకి కారణమైన టీఎస్పీఎస్సీ సెక్రటరీ,చైర్మన్‌లను తక్షణమే తొలగించి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.గతంలో పేపర్ లీకేజీ సంఘటన పైన కనీసం స్పందించని చేతగాని రాష్ట్ర సీఎం ఇప్పటికైనా మొద్దు నిద్రవీడి నిరుద్యోగులకు ఏవిధంగా భరోసా ఇస్తాడో వెంటనే బహిరంగా క్షమాపణ చెప్పి తమ తప్పుని ఒప్పుకొని బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి కొలువుల నినాదంతో ఏర్పడ్డ రాష్ట్రంలో లక్షల మంది నిరుద్యోగులు తమ సర్వస్వాన్ని ధారపోసి కోటి ఆశలతో కొలువుల కోసం కష్టపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పేపరు లీకేజీలతో పరీక్ష రద్దులతో తొమ్మిదేళ్లుగా నియామకాలను తుంగలోకి తొక్కుతూ లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన రాష్ట్ర ప్రభుత్వానికి ఇక పరిపాలించే నైతక బాధ్యత లేదని హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిపై స్పందించి తప్పిదాలు ఉన్నాయని గ్రూప్-1పరీక్షలుఏవిధంగా రద్దు చేశారో ఆతప్పిదాలకు కారణమైన టీఎస్పీఎస్సీ రద్దుచేసి చైర్మన్, సెక్రటరీ మరియు ఈరాష్ట్ర ముఖ్యమంత్రి బహిర్గతంగా క్షమాపణ చెప్పి రాష్ట్రాన్ని పరిపాలించడానికి ఎటువంటి నైతిక బాధ్యత లేదని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని అన్నారు.

## 50వ రోజుకు చేరిన నిజాం షుగర్ కార్మికుల దీక్ష

### సంఘీభావం తెలిపిన శివసేన నాయకులు



బోధన్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 50 వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా శివసేన పార్టీ నాయకులు పాల్గొని కార్మికు లకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ శివసే న ఉపాధ్యక్షుడు జాకారం మధు బాబు, శివసేన ప్రధాన కార్యదర్శి బండారు పల్లి కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు పాండవుల భూమన్న,రాజు, శ్రీకాంత్, శ్రీను ,అనిల్, బివిఎస్ నాయకులు లోకేష్ గౌడ్, లింగం, కిరణ్, ఆకాష్, కార్మికులు రఘునాథ్, శ్రీనివాస్, కె. మంగ్య, ఎస్.కె.షరీఫ్, అన్వర్, మోహిన్ బేగ్‌లు పాల్గొన్నారు.

## మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించిన కానిస్టేబుల్ సస్పెన్షన్

నిజామాబాద్ క్రైమ్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించిన కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు వేస్తూ శనివారం పోలీస్ కమిషనర్ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రూరల్ పోలీస్ స్టేషన్ కు ఓ మహిళ ఫిర్యాదు చేసేందుకు రాగా, విధులు నిర్వహిస్తున్న మహేష్‌బాబు సదరు మహిళ ఫోన్ నెంబర్ తీసుకొని అనుచితంగా వ్యవహరించాడు. ఈ నేపథ్యంలో భార్యాభర్తల మధ్య విభేదాలు చోటుచేసుకున్నాయి. దీంతో ఆమె నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేసింది. దీనికి స్పందించిన సిపి వివిధ కోణాల్లో విచారణ చేపట్టిన అనంతరం సదరు కానిస్టేబుల్ మహేష్ బాబును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం : మున్సిపల్ చైర్మన్ కాంతయ్య




లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 23 ( మనం న్యూస్ ): క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు ఆటలో ఓడిపోతే నిరాశ పడవద్దని మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య అన్నారు. లక్షెట్టిపేట మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడ పోటీలు శనివారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడాకారులు ఎప్పుడు కూడా క్రీడ స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆటలో గెలవని పక్షంలో మళ్లీ కఠిన సాధన చేసి గెలవాలని తెలిపారు. క్రీడలు స్నేహపూర్తి వాతావరణంలో ఆడుకున్న ప్పుడే ప్రశాంతంగా జరుగుతాయన్నారు. క్రీడలు జరిగేటప్పుడు చాలామంది క్రీడా క్రీడాకారులు పలు ప్రాంతాల నుండి వస్తారని వారితో కలివిడిగా ఉండాలని అన్నారు. లక్షెట్టిపేట పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఆడడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓవరాల్ ఛాంపియన్షిప్ ను లక్షెట్టిపేట పాఠశాల క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. అనంతరం పలుకీడ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, జెడ్పిటిసి ముత్తసత్యయ్య, కౌన్సిలర్లు శాతరాజు రాజన్న, సురేష్ నాయక్ డిసిఓ షేర్ శ్రీధర్, ప్రిన్సిపాల్ గౌతమ్ కుమార్ రెడ్డి, ఆయా పాఠశాలల పీడీలు, పీఈ టిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన ముడతనపల్లి రాజు(32) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నాగంపేట గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై తన స్వగ్రామానికి వస్తుండగా వాహనం అదుపు తప్పి కిందపడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో రాజు అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసునమోదు చేసుకున్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్

బోధన్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మ ధ్యాహ్న భోజన పథకం ద్వారా వండి పెడుతున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్టియూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. బోధన్ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిర్వహిస్తోన్న సమ్మె శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2022 మార్చి 15న వంట కార్మికులకు చెల్లిస్తున్న నెల జీతం మూడు వేల రూపాయలకు పెంచి చెల్లిస్తామని ప్రకటించి, ఇప్పటికీ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. పెంచిన జీతం కోసం కార్మికులు ఆందోళనలు చేయగా 2023 ఫిబ్రవరి 3న జీవో నంబర్ 8ని విడుదల చేశారని,కానీ ఇప్పటికీ కార్మికులకు పెంచిన జీతాలను చెల్లించడం లేదని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ప్రకటన చేసినప్పటి నుండి ఇప్పటివరకు బకాయిలతో సహా చెల్లించాలని మల్లేష్ డిమాండ్ చేశారు. కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులు,పెండింగ్ వేతనాలు,కోడిగుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. కార్మికులకు నియమాక పత్రాలు అందించి గుర్తింపు కార్డులను ఇవ్వాలన్నారు.25 రూపాయలు స్లాబ్ రేటు ఇవ్వాలని,కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీన బిల్లులు వేతనం చెల్లించాలని మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియూ జిల్లా నాయకురాలు రెహానా బేగం,ఏఐపికేఎస్ జిల్లా నాయకులు పడాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం విఫలం



### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకన్న

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయడంలో విఫలం చెందిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కసబోసుల వెంకన్న ఆరోపించారు. శనివారం ఆయన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరిట ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మోసం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూం, గృహలక్ష్మి, బీసీ, మైనార్టీ పథకాలు హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని అమలు చేయడంలో విఫలమ య్యారని ఆరోపించారు. నియోజకవర్గ పరిధిలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇంతవరకు పేదలకు పంపిణీ చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిన కెసిఆర్ అసంపూర్తి పథకాలతో మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టి మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్నారని అన్నారు. బీసీ బంధు, మైనార్టీ బంధు పథకమని తెరమీదికి తెచ్చి ప్రజలను అయోమయ పరిస్థితిలో పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బంధు, మైనార్టీ బంధు ఇంతవరకు ఒక్కరికీ కూడా పంపిణీ చేయలేదని మండిపడ్డారు. విఫలం చెందిన పథకాలను సఫలమయ్యాయని మాయమాటలు చెప్పుకుంటూ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని తెలిపారు. గోడలమీద రాతలకు, ఫ్లెక్సీలకు, హోర్డింగులకు, ప్రచార సంచులకు మాత్రమే పరిమితమవుతున్నారు కానీ ప్రజల గుండెల్లో ఐమునలేక పోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలనే బీ.ఆర్.ఎస్ పార్టీ కొనసాగిస్తుందని తెలిపారు. సోనియా గాంధీ ప్రజలకు అమలు చేయబోతున్న ఆరు డిక్లరేషన్ పథకాలను కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి బల్మూరి వెంకట్ అధ్వర్యంలో త్వరలో గడప గడపకు తీసుకెళ్లే ప్రచార కార్యక్రమం చేపట్టబోతున్నామని అన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పందిళ్ళ శంకర్,చిలువేరు రాజమౌళి,పోతుల శ్రీనివాస్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, గొట్టె ప్రభుదాస్, గుర్రపు మురళి, ఆకినపెల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు



నిజామాబాద్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): నిజామాబాద్ పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గణేష్ గుప్తా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జనరంజక పాలన చూసి ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీకి జై కొడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, బిఆర్ఎస్ నాయకులు సిర్ప రాజు, దండు శేఖర్, సూదం రవి చందర్, పెయింటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాశపోగు అనీల్ , సభ్యులు సంజీవ్ గౌడ్, నర్సింలు, రమేశ్ పాల్గొన్నారు.

## క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

### : మేయర్ యాదగిరి సునీల్ రావు

### - కరీంనగర్ అర్బన్ జోన్ విజేతలకు ట్రోఫీలను అందించిన మేయర్



కరీంనగర్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణిస్తారని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శనివారం స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో జరిగిన కరీంనగర్ అర్బన్ జోన్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్ పోటీల్లోని విజేతలకు బహుమతులను అందించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. క్రీడలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తూ నిఖత్ జరీన్ లాంటి క్రీడాకారులకు భారీ నజరానాలను ఇస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా క్రీడాకారులను వెలుగులోకి తీయాలనే ఉద్దేశ్యంతో వేసవి లో సమ్మర్ క్యాంప్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజుల పాటు అండర్ 14, 17 లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విజేతలు అదే స్ఫూర్తితో, ఓడిన క్రీడాకారులు గెలవాలనే స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ కీర్తి రాజవీరు, ఎంఈఓ మధుసూదనాచారి సిస్టర్ ఇన్నాలు, సిస్టర్ జోసెఫ్లతో పాటు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు దివాకర్, వేణుగోపాల్, ప్రేంరెడ్డి, సిలివేరి మహేందర్, బార విద్యాసాగర్, బత్తిని శ్రీధర్, ముజాఫర్, మహేష్, వికాస్, గౌతమ్, సురేందర్ సింగ్, రఘు, తిరుపతి, మణి, తదితరులు పాల్గొన్నారు.



మనం
నిజామాబాద్
కామారెడ్డి

# రూ.17కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి వేముల



బాల్కొండ, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం అంక్సాపూర్, పడగల్ గ్రామాల్లో సుమారు 17 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అంక్సాపూర్, పడగల్ గ్రామాల ప్రజలు మంత్రికి గ్రామస్థులు, డప్పు చప్పుళ్లతో, టపాసులు కాలుస్తూ మహిళలు మంగళ హారతులతో అఖండ స్వాగతం పలికారు. అంక్సాపూర్ సంత మల్లన్న దేవాలయాన్ని మంత్రి సందర్శించి మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 25లక్షల రూపాయల వ్యయంతో సంత మల్లన్న దేవాలయం షెడ్‌కు శంకుస్థాపన చేసిన ఆయన, 2.20 కోట్ల వ్యయంతో సంతమల్లన్న దేవాలయం గిరి ప్రదక్షిణ రోడ్‌కు, 8.10 కోట్ల వ్యయంతో అంక్సాపూర్ నుండి వేల్పూర్ డబుల్ లైన్ రోడ్, 40 లక్షల రూపాయల వ్యయంతో అంక్సాపూర్ నుండి వడ్డెర కాలనీ వయా సంత మల్లన్న రోడ్ పనులకు, 20 లక్షల వ్యయంతో హెల్త్ సబ్ సెంటర్ పనులకు, 15 లక్షల పోచమ్మ దేవాలయం నిర్మాణ పనులు శంకుస్థాపన, 30 లక్షల వ్యయంతో హనుమాన్ దేవాలయం నిర్మాణ పనుల శంకుస్థాపన పడగల్ గ్రామంలో హైవే నుండి పడగల్ వరకు బిటి రోడ్ రిన్వల్ పనుల శంకుస్థాపన 1.74 కోట్లు వ్యయం, పడగల్ బిటి రోడ్ పై 9/0 -2 కి.మీ వద్ద మైనర్ బ్రిడ్జి నిర్మాణ పనులు శంకుస్థాపన 1.40 కోట్ల వ్యయం, పడగల్ గ్రామ బిటి రోడ్ పై 10/2 కి.మీ వద్ద స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులు 40 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అంక్సాపూర్, పడగల్ గ్రామ అభివృద్ధి చూస్తుంటే మనసుకు ఎంతో ఆనందం కలుగుతున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ గ్రామంలోనే 39 కోట్ల అభివృద్ధి చేశామని 750 మందికి 11 కోట్ల రూపాయల పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. సొంత జాగ ఉండి ఇండ్లు లేని అర్హులైన పేదలకు విడతల వారీగా,నిరంతరాయంగా గృహ లక్ష్మి కింద 3లక్షలు ఇస్తామని వెల్లడించారు. కేసిఆర్ తోనే తెలంగాణ పల్లెల్లో అసాధారణ అభివృద్ధి సాధ్యమయ్యిందని,కాళేశ్వరం నీళ్లతో ఊర చెరువులు కళకళ లాడుతున్నాయని అన్నారు. అభివృద్ధి,పాడి పంటలు,కుల వృత్తులకు చేయూతతో గ్రామాలు సంబురంగా మారాయన్నారు.కెసిఆర్ సంపద సృష్టించి..పేదలకు పంచుతున్నా డన్నారు. 36 వేల కోట్ల రైతు రుణమాఫీ ఘనత ఒక్క కేసిఆర్ కే దక్కుతుందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇంత సాహసం చేయలేదని అన్నారు. రైతు బంధు లాంటి పథకంతో రైతులకు ఆర్థిక భరోసా ఇయ్యాలన్న కనీస ఆలోచన ఏ నాయకుడు చేయలేదన్నారు. కానీ ఇప్పుడు మేము కేసిఆర్ కంటే ఎక్కువ చేస్తామని అర్రాసు పాట తీరుగా పథకాలు ప్రకటిస్తున్నారని కాంగ్రెస్ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసిఆర్ వి గట్టి చేతలు..కాంగ్రెస్ వి ఉట్టి మాటలని,రామ - రావణ యుద్ధంలో మిగిలిన రాక్షసులు కొంత మంది మనిషి రూపంలో గ్రామాల్లో ఇంకా తిరుగుతున్నారని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల కథ కూడా ఎంపి అర్వింద్ బాండ్ పేపర్ లాంటి ఉత్తి మాటే అని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ కు హైకమాండ్ ఢిల్లీ వయా బెంగుళూరు అయితే,బీజేపీ కి హైకమాండ్ ఢిల్లీ వయా గుజరాత్ అని అన్నారు. కానీ కేసిఆర్ కు తెలంగాణ ప్రజలే హైకమాండ్ అని స్పష్టం చేశారు. తెలంగాణ బిడ్డ కేసిఆర్ కు తెలంగాణ ప్రజల సంక్షేమమే ముఖ్యమని చెప్పారు. ఓట్ల కోసం మాయమాటలు చెప్పే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని,గోస పడ్డ జీవితాల్లో వెలుగులు నింపిన కేసిఆర్ కు తోడుగా నిలబడాలని మంత్రి వేముల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోటపాటి నర్సింహ నాయుడు,స్థానిక ప్రజాప్రతినిధులు,ఆర్డీవో వినోద్ కుమార్, ఏసిపి జగదీష్ చందర్,పలువురు మండల బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం

### సీనియర్ కాంగ్రెస్ నాయకులు సునీల్ కుమార్



భీంగల్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగి, అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి జరుగుతాయని సీనియర్ కాంగ్రెస్ నాయకులు సునీల్ కుమార్ తె లిపారు. శనివారం మండలంలోని పల్లికొండ గ్రామంలో పల్లె పల్లెకు గుండె గుండెకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పేరు చెప్పి రైతులకు రావాల్సిన అన్ని సౌకర్యాలు రాకుండా మోసం చేసిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలోనూ రైతులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం 15వేల రూపాయలకు పెంచుతామని తెలిపారు. అలాగే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఆడబిడ్డలకు500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, భూమి లేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12000, ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి చెల్లిస్తామని తెలిపారు. ఇళ్ళు లేని వారికి ఇళ్ళు కట్టుకోవడానికి 5 లక్షల సాయం అందిస్తామని తెలిపారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గణేష్ మండపాలకు బియ్యం అందించిన మేడపాటి

### నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు వందల క్వింటాళ్ల బియ్యం పంపిణి

బోధన్ సెప్టెంబర్ 23(మనం న్యూస్): వినాయక చవితి నవరాత్రోత్సవాల సందర్భంగా బోధన్ నియోజకవర్గంలో ప్రతిష్టించిన గణేష్ మండపాల నిర్వాహకులకు బిజెపి నాయకులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి శనివారం ఎంపిఆర్ ఫౌండేషన్ తరపున బియ్యాన్ని అందించారు. నియోజకవర్గం లోని బోధన్ టౌన్, నవీపేట్, సాలూర, ఎడపల్లి, రెంజల్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమ నిర్వహణ కోస 50కిలోల బియ్యం చొప్పున మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 400 క్వింటాళ్ల బియ్యం అందించారు. దీంతో పాటు పలు మండపాలకు నగదు రూపంలో విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, వివిధ మండలాల అధ్యక్షులు కొలిపాక బాలరాజు, ప్రవీణ్, ఇంద్రకరణ్, సరిన్, మనోహర్, గోపికృష్ణ, జడ్పిటిసి సభ్యులు మేక విజయ సంతోష్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి 20 కోట్లు నిధులు మంజూరు

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



బోధన్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): బోధన్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే షకీల్ అమెర్‌కు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్నిరోజుల క్రితం ఎమ్మెల్యే 15 కోట్ల నిధులు మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించారని,ఈ నెలాఖరులోగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. దానికి అదనంగా ఎమ్మెల్యే మరో 20 కోట్ల నిధులను బోధన్ మున్సిపల్ అభివృద్ధి కోసం కేటాయించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత,ఎమ్మెల్యే షకీల్ అమెర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, కౌన్సిలర్లు ధూప్ సింగ్, అబ్దుల్లా, జావీద్ పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వినయ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఆర్మూర్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రొద్దుటూరి వినయ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవనాథ సిద్ధుల గుట్టలోని నవనాథ సిద్దేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను తిప్పికొడుతాం

### కొప్పు పార్థసారధి



నిజామాబాద్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడేందుకే 142 జీఓ ను అమలు చేసేందుకు కుట్ర పన్నుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రభుత్వ ఉద్యోగులు తిప్పుకొడతారని జిల్లా మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కొప్పు పార్థసారథి అన్నారు. తక్షణమే 142 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుదర్శన్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పార్థసారథి మాట్లాడుతూ ఎండా, వాన, చలి అనకుండా నిరంతరం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఎంతో శ్రమిస్తామన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులపై ఇలాంటి హీనమైన చర్యలకు పాల్పడితే రాబోయే రోజుల్లో ఈ పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. ఈ 142 జీవోను అమలు చేసేందుకు ప్రయత్నిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగస్తులు సమ్మె బాట పట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పోషెట్టి చింతల శ్రావణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్యాణి పాల్గొన్నారు.